ఆంధ్రభూమి
విశాఖపట్నం
గురువారం 2 డిసెంబర్, 2004 విశాఖపట్నం 12 పేజీలు

# బ్రిడ్జి కోర్సు సెంటర్లతో సంపూర్ణ అక్షరాస్యత

బుచ్చెయ్యపేట, డిసెంబర్ 1: మండలంలో నూతనంగా నెలకొల్పుతున్న రెసిడెన్సియల్ బ్రిడ్జికోర్సు సెంటర్ (ఆర్‌బిసి)ల వలన మండలంలో నూరు శాతం అక్షరాస్యత సాధించవచ్చునని ఎంఇఓ దొండా రామారావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని వడ్డాది, పెదమదిన గ్రామాల్లో ఆర్‌బిసి కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపెప్ పథకం కింద ఏర్పాటు చేస్తున్న ఈ పాఠశాల వల్ల స్కూల్ మానివేసిన విద్యార్థులకు విద్య నేర్పడంతోపాటు వారిని తరువాత తరగతుల్లో స్కూళ్లలో చేర్పించడం జరుగుతుందన్నారు. దీనివల్ల బాల కార్మిక వ్యవస్థ కూడా నిర్మూలన కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెదమదినలో సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలోను, వడ్డాదిలో ప్రియదర్శిని రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో సమిద కార్యదర్శి డి.వీరభద్రరావు, ప్రియదర్శిని కార్యదర్శి వీర్ల సురేష్, ఎంఆర్‌పిలు కోవెల రవి, ఎంవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

2/12/04

విశాఖపట్నం
వార్త
సోమవారం 2, మే 2005 | 12 పేజీలు



## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

బుచ్చియ్యపేట, మే 1 (ప్రభాతవార్త) :

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ఎన్‌సిఎల్‌పి ప్రధాన లక్ష్యంగా చేసుకుని. దీనికి అనుగుణంగా పిల్లల తల్లిదండ్రుల్లో చైతన్యం కలిగించాలని మండలంలోని పెదమదిన గ్రామ సర్పంచ్ వియ్యపు అప్పారావు అన్నారు. పెదమదిన గ్రామంలో ప్రపంచ బాలకార్మిక దినోత్సవం సందర్భంగా బాలకార్మిక వికాస కేంద్రంలోని పిల్లలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం, మనమంతా చదువుదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిపెల్ల అచ్చింనాయుడు, న్యాయవాది చొప్పా బాబురావు పాల్గొన్నారు.

విశాఖపట్నం
వార్త



సోమవారం 2, మే 2005 | 12 పేజీలు

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

బుచ్చియ్యపేట, మే 1 (ప్రభాతవార్త) : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ఎన్‌సిఎల్‌పి ప్రధాన లక్ష్యంగా చేసుకుని, దీనికి అనుగుణంగా పిల్లల తల్లిదండ్రుల్లో చైతన్యం కలిగించాలని మండలంలోని పెదమదిన గ్రామ సర్పంచ్ వియ్యపు అప్పారావు అన్నారు. పెదమదిన గ్రామంలో ప్రపంచ బాలకార్మిక దినోత్సవం సందర్భంగా బాలకార్మిక వికాస కేంద్రంలోని పిల్లలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం, మనమంతా చదువుదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిమెళ్ల అచ్చింనాయుడు, న్యాయవాది చొప్పా బాబురావు పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం
శుక్రవారం 18 నవంబరు 2005 16 పేజీలు

# గ్రామ సభల ద్వారా బాల కార్మికుల గుర్తింపు



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎం.ఇ.ఓ భూపతిరావు

రోలుగుంట, నవంబరు 17 (న్యూస్‌టుడే): గ్రామ సభలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలని అప్పుడే నిజమైన బాల కార్మికులకు న్యాయం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి భూపతిరావు అన్నారు. గురువారం సంఘ మిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోలుగుంటలో బాల కార్మిక విద్యా వికాస కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాల కార్మికుల గుర్తింపునకు సర్వే నిర్వహించాలని కోరారు. ఇందుకుగాను తాము శాఖాపరమైన సహాయ, సహకారాలను అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో మెరుగైన విద్యను అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎం.ఇ.ఓ. సూచించారు. సంఘ మిత్ర అసోసియేషన్ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ గతేడాది తమ సంస్థ నిర్వహించిన ఎన్.సి.ఎల్.పి. కేంద్రానికి మంచి గుర్తింపు దక్కిందన్నారు. మండలంలోని విద్యా ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకుగాను తమ కార్యకర్తలకు అవసరమైన శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పోతల లక్ష్మీశ్రీనివాసరావు, కొలిమల్ల అచ్చింనాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్ మలసాల కల్యాణం, జనవికాస గిరిజన గ్రామీణాభివృద్ధి సంఘం అధ్యక్షులు నాయుడు పాల్గొన్నారు.

విశాఖపట్నం

ఆంధ్రజ్యోతి
18 నవంబర్ 2005 శుక్రవారం 12 పేజీలు

# బాల కార్మిక విద్యాకేంద్రం ప్రారంభం

రోలుగుంట, నవంబర్ 17(ఆన్‌లైన్): మండల కేంద్రమైన రోలుగుంటలో గల వీవర్స్ కాలనీలో సంఘమిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బాలకార్మిక విద్యా కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పోతల లక్ష్మీశ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి భూపతిరావులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘానికి కావలసిన మంచి నీరు తదితర సదుపాయాలు సమకూర్చడానికి తనవంతు సహాయసహకారాలు అందించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎంఇఓ భూపతిరావు మాట్లాడుతూ సంస్థ కార్యకర్తలు మండలంలో అన్ని గ్రామాలను సర్వే జరిపి నిజమైన బాలకార్మికులను గుర్తించి ఈ ఎన్‌సిఎల్‌పి కేంద్రంలో చేర్చుకోవాలని, అందుకోసం గ్రామసభలు నిర్వహించడానికి తాను పూర్తి సహకారం అందిస్తానని వివరించారు.

సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ గత ఏడాది తమ సంస్థ ద్వారా నిర్వహించిన ఎన్‌సిఎల్‌పి పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చినందున నేడు జిల్లా అధికారులు రోలుగుంట మండలంలో ప్రాజెక్టును నిర్వహించడానికి అనుమతి మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక చెరకు కొనుగోలు కేంద్రం (కాటా) ఎఓ నాగేశ్వరరావు, బుచ్చెయ్యపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిమల్ల అచ్చింనాయుడు, కొవ్వూరు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మలసాల కళ్యాణం, జనవికాస గిరిజన గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు, రమణలతోపాటు బాలకార్మికులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
ప్రజాశక్తి
8 పేజీలు
మంగళవారం 24-1-2006

## బాలకార్మిక విద్యాకేంద్రాన్ని సందర్శించిన ఎంఇఓ

(ప్రజాశక్తి విలేఖరి-రోలుగుంట)

సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలకార్మిక విద్యాకేంద్రాన్ని బడిబాట స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా ఎంఇఓ భూపతిరావు సోమవారం సందర్శించారు. ఈ సమయంలో అందులో 54 మంది ఉన్నారు. కేంద్రం నిర్వహకులు సూచనలూ, సలహాలూ ఇచ్చారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆటపాటల్లో కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి మానసిక ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిని అమలు చేస్తామని సంస్థ నిర్వహకులు, కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. ఎంఇఓ వెంట ఎంఆర్‌పిలు రమణారావు, కామేశ్వరరావు ఉన్నారు.

వార్త
నర్సీపట్నం జోన్
మంగళవారం 24 జనవరి 2006

## బడిబాట సర్వే త్వరితగతిన పూర్తి కావాలి

రోలుగుంట, జనవరి 23 (ప్రభాతవార్త):

మధ్యలో బడిమానేసిన విద్యార్థులను గుర్తించడం కోసం చేపట్టిన సర్వేను త్వరతగితన పూర్తి చేసి జాబితాను ఈ నెల 26లోపు అందజేయాలని ఎంఇఒ కె.భూపతిరావు కోరారు. సోమవారం బడిబాట స్పెషల్ డ్రైవ్ సందర్భంగా ఎంఇఒ స్థానిక సయోధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలను సందర్శించి వారికి ఇందుకు సంబంధించి పలు సూచనలు అందించారు. విద్యార్థులకు తగిన ఆహారపు అలవాట్లు, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడే విద్యను అందించాలని సూచించారు. ఎంఇఒ వెంట ఎమ్మార్పీ కామేశ్వరరావు, సయోధ నిర్వాహకులు డి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
# లీడర్

'లీడర్' విశాఖపట్నం 16 మార్చి గురువారం 2006

## బాలకార్మిక విద్యాకేంద్ర తనిఖీ



బాలకార్మిక విద్యావికాసకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎం.ఇ.ఒ.

రోలుగుంట, మార్చి 15 (న్యూస్ లీడర్): రోలుగుంటలో సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలకార్మిక విద్యావికాస నివాసిత కేంద్రాన్ని ఎం.ఇ.ఒ. భూపతిరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుపట్టీలో 53 మంది విద్యార్థులుండగా, 46 మందే ఉండటాన్ని గమనించి సంస్థ సెక్రటరీని ప్రశ్నించారు. విద్యార్థులకు ఆరోగ్యం బాగోకపోవడం వలన ఇండ్ల వద్ద ఉన్నట్టుగా సమాధానమిచ్చారు. అనంతరం ఎం.ఇ.ఒ. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఎం.ఇ.ఒ. వెంట ఉన్న ఎమ్మార్పీలు కేంద్రంలోని రికార్డులు పరిశీలించి, మరికొన్ని అవసరమైన రికార్డులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఒ. సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి విద్యాప్రమాణంలో నాణ్యతను పెంచి కేంద్రంలో ఉన్న పిల్లలపై మమతానురాగాలు చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, ఎం.ఆర్.పి. రమణారావు తదితరులు పాల్గొన్నారు.


సంచలన వార్తాపత్రిక లీడర్

విశాఖపట్నం 1 మే సోమవారం 2006

## 'సమిధ' ఆధ్వర్యంలో
## బాలకార్మిక దినోత్సవం

రోలుగుంట, ఏప్రిల్ 30 (న్యూస్ లీడర్): సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలకార్మిక దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పిల్లల హక్కులపై బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించాలని నినాదాలు చేశారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆటల పోటీల్లోని విజేతలకు గ్రామసర్పంచ్ పోతల లక్ష్మీశ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధ్యలో బడిమానేసిన వారికి, చదివించే స్థోమతలేని బడుగు వర్గాల వారికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ, బాలకార్మికులను తిరిగి బడిలో చేర్పించేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి గణేష్, ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నర్సీపట్నం జోన్
సోమవారం 9 1-5-2006



## ఘనంగా బాలకార్మిక దినోత్సవం

రోలుగుంట, ఏప్రిల్ 30(ఆన్‌లైన్): మండలంలోని రోలుగుంట 'సమిధ' స్వచ్ఛంద' సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ బాలకార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ పోతల లక్ష్మీశ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాసరావు గ్రామంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల హక్కులపై నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఈనాడు
విశాఖపట్నం
సోమవారం 1 మే 2006
16 పేజీలు

## ఘనంగా బాల కార్మిక దినోత్సవం

రోలుగుంట, ఏప్రిల్ 30 (న్యూస్‌టుడే): సమిద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాల కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాలలకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు రోలుగుంట సర్పంచి పోతల లక్ష్మి శ్రీనివాసరావు బహుమతుల్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు బాగా పనిచేయాలని కోరారు. 'సమిద' కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ బాల కార్మిక పాఠశాలకు మండలంలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. అంతకు ముందు గ్రామంలో బాలలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది లక్ష్మి, జి.గణేష్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.